**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ నిర్ణయము కొరకు ది.04-07-2026న శనివారం సాయంత్రం గం.04-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము**

***

1/11- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన గాంధీ పార్కు ఎదురుగా గల (4 Wheeler) పార్కింగ్ ప్రదేశము మరియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక వైపు గల పార్కింగ్ ప్రదేశములకు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకు ఇచ్చుటకుగాను ఈ-కొనుగోలు పోర్టల్ (e-Konugolu Portal) ద్వారా ది.12-06-2026న షార్టు టెండరు నోటీసును దినపత్రిక నందు ప్రచురించగా, సదరు టెండరు నోటీసు ప్రకారము ది.18-06-2026న ఈ-కొనుగోలు పోర్టల్ (e-Konugolu Portal)ను తెరవగా, 1) M/s.Subharoj enterprises, విజయవాడ మరియు 2) శ్రీ ఇనకోటి నేత్రానంద నాగరాజు, విజయవాడ వారు టెండర్లు దాఖలు చేసియున్నారు. సదరు టెండరుదారులు ఆఫీసు వారు సూచించిన డాక్యుమెంట్లు (ట్రేడ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, GST డాక్యుమెంట్, బ్యాంకు ఎకౌంటు మొదటి పేజి, చిరునామా మరియు ఫోన్ నంబరు)ను సమపర్పించి యున్నందున, ఈ-కొనుగోలు నందు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొనుటకు అర్హులుగా ప్రకటించడమైనది. తదుపరి, సదరు బిడ్డర్లు ఈ-కొనుగోలు పోర్టల్ నందు ది.20-06-2026న జరిగిన టెండరు-కం -బహిరంగ వేలము నందు కోట్ చేసిన వివరములను ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

**గాంధీ పార్కు ఎదురుగా గల (4 Wheeler) పార్కింగ్ ప్రదేశము మరియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక వైపు గల పార్కింగ్ ప్రదేశము: (e-Auction ID No.26078):**

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్ విల్ రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | ఈ-టెండరు నందు కోట్ చేసిన మొత్తము రూ. | ఈ-ఆక్షన్ నందు కోట్ చేసిన మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** |
| 1 | M/s.Subharoj enterprises, విజయవాడ | 49,11,062/- | The bidder has paid an amount of EMD Rs.12,27,800/- through e-Konugolu, Payment ID:82047, dt.16-06-2026. | 49,30,000/- | 49,31,062/- | H1 బిడ్డర్ |
| 2 | శ్రీ ఇనకోటి నేత్రానంద నాగరాజు, విజయవాడ | 49,11,062/- | The bidder has paid an amount of EMD Rs.12,27,800/- through e-Konugolu, Payment ID:82048. | 49,25,000/- | 49,21,062/- | H2 బిడ్డర్ |

పై పట్టిక ప్రకారము, M/s.Subharoj enterprises, విజయవాడ వారు ఈ-కొనుగోలు పోర్టల్ నందు రూ.49,31,062/-లు హెచ్చు మొత్తము కోట్ (Quote) చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.20,000/-లు అదనముగా ఉన్నది.

కేంద్ర ప్రభుత్వము వారి నోటిఫికేషన్ నెం.12/2017 Central Tax (Rate) under GST, Point No.4, Chapter No.99 అనుసరించి పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపు ఇవ్వవచ్చునని అకౌంట్స్ కన్సల్టెంట్ వారు సూచనలు ఇచ్చియున్నారు. కావున, అకౌంట్స్ కన్సల్టెంట్ వారు ఇచ్చిన సూచనల ప్రకారం, పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపును స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2022-2023/187, ది.06-02-2023 నందు ఆమోదించడమైనది.

కావున, గాంధీ పార్కు ఎదురుగా గల (4 Wheeler) పార్కింగ్ ప్రదేశము మరియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక వైపు గల పార్కింగ్ ప్రదేశమునకు M/s.Subharoj enterprises, విజయవాడ వారు ఈ-కొనుగోలు పోర్టల్ నందు హెచ్చు మొత్తము రూ.49,31,062/-లు ఆఫర్ చేసినందున, పై తెలిపిన కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారము, GSTని మినహాయించుచూ మరియు సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా చెల్లించు పద్ధతిపై, ఐదు నెలవారీ వాయిదాల మొత్తము రూ.20,54,610/- (రూ.4,10,922/- X 5 నెలలు)లను సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించిన తదుపరి గాంధీ పార్కు ఎదురుగా గల (4 Wheeler) పార్కింగ్ ప్రదేశము మరియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక వైపు గల పార్కింగ్ ప్రదేశముల నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయుటకుగాను మరియు ఆఫర్ చేసిన మొత్తముపై IT @ 2% చెల్లించు పద్ధతిపై M/s.Subharoj enterprises, విజయవాడ వారికి ఒక సంవత్సర కాలము పాటు లీజు కేటాయించు విషయముపై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-110023/2024 – E.No.89727)

4/7/26

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్ NTR ,జిల్లా వారికి.

నకలు: అందరు అధికారులకు,
" : కమీషనరు గారి టేబుల్ నకు.
" : నోటీసు బోర్డునకు.

## పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ కె. ప్రభుదాసు, బి.ఏ.,
సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా వారికి.

**ఆర్ సి. ఎమ్3-108634/2021, తేది: 04-07-2026**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.04-07-2026 సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానము పంపడమైనది.

భవదీయ,
4/7/26
సెక్రటరీ i/c.,

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంట్ లకు.

" : కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.04-07-2026న జరిగిన స్థాయీ సంఘ సమావేశపు తీర్మానము**

| | |
|---|---|
| 1 / 11 | ఆమోదించడమైనది. |

సం./- డా. జి. లక్ష్మీశ,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా.

//నకలు//

4/7/26
సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.